క్లుప్తంగా

డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం


వీకేజే ప్రసూన

భీమవరం: డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ఆర్ఆర్‌డీఎస్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వీకేజే ప్రసూన చెప్పారు. బీఏలో(హెచ్ఈపీఏ) గ్రూప్‌లో ఎకనామిక్స్, హిస్టరీ సబ్జెక్టులు బి.కాం.లో కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్స్‌గా ఉన్నాయని తెలిపారు. బీఎస్సీ, బి.కాం., నాలుగేళ్ల కోర్సులో అందుబాటులో ఉన్నట్లు ప్రసూన వివరించారు. తమ కళాశాలలో గ్రూప్ పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాలతో ఉచితంగా విద్యాబోధన చేస్తున్నందున్న విద్యార్థులు ద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

ప్రతిభకు పేదరికం అడ్డుకాదు


విద్యార్థులను అభినందిస్తున్న ఆర్డీవో

భీమవరం: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నందున విద్యార్థులు నిరంతర పట్టుదలతో కృషి చేస్తే ప్రగతి సాధ్యమవుతుందని భీమవరం ఆర్డీవో కె శ్రీనివాసులురాజు అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పదో తరగతి పరీక్షల్లో ప్రతిభావంతులను ఆర్డీవో శ్రీనివాసులురాజు అభినందించారు. తాను కూడా సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి క్రమశిక్షణతో ముందుకు వెళ్లడంతో ప్రగతి సాధించినట్లు చెప్పారు. సబ్జెక్ట్సలో కేవలం పాస్ మార్కుల కోసం గాకుండా పలు విషయాల్లో కూడా పట్టు సాధించాలన్నారు. అనంతరం పట్టణంలోని ఝాన్సీలక్ష్మీభాయి, పొట్టిశ్రీరాములు మునిసిపల్ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు భీమవరం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి రామకృష్ణంరాజు సహకారంతో ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, జేఎల్‌బి స్కూల్ హెడ్మాస్టర్ ఐవి శ్రీనివాస్, భీమవరం పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదికేశవస్వామి బ్రహ్మోత్సవాలు

నరసాపురం రూరల్ : ఆదికేశవ ఎంబేరుమనార్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పెద్ద అంబారీ ఉత్సవం నిర్వహించారు. అనంతరం పుష్ప కైంకర్యంతో తిరుమంజనం నిర్వహించారు. రాత్రి అశ్వ వాహనంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మాఢవీధుల్లో ఊరేగించారు. స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు, పెద్దింటి మోహనరామాచార్యులు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్ అజెండా

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం
- ఆదర్శవంతంగా భీమవరం నియోజకవర్గం అభివృద్ధి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): సంక్షేమం, అభివృద్ధే అజెండాగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పట్టణంలోని 22, 23, 25, 26, 27, 28 వార్డులలో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక మాట ఇస్తే ఆ మాటలను కచ్చితంగా నిలబెట్టుకుంటారని ప్రజలు ఈ ఐదేళ్ల పరిపాలనలో గుర్తించారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసే ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం తెలుపుతున్నారని తెలిపారు. ప్రజలకు మేలు చేసేది కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనని ప్రజలు గుర్తించారు కాబట్టి వచ్చే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 175 సీట్లకు 175 సీట్లను, 25 ఎంపీ సీట్లను వైఎస్సార్ సీపీ అఖండ మెజార్టీతో గెలుచుకుంటుందని అన్నారు. 2014లో చంద్రబాబు 600కు పైగా హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని, చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఎటువంటి సిగ్గు లేకుండా మరోసారి కూటమితో కలిసి ప్రజల ముందుకు వస్తూ లేనిపోని హామీలను ఇస్తున్నారని మండిపడ్డారు.

ఆదర్శవంతంగా భీమవరం నియోజకవర్గం అభివృద్ధి..

గడిచిన 58 నెలల పరిపాలనలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దామన్నారు. రెండు సంవత్సరాలు పాటు కరోనా కారణంగా చాలా అభివృద్ధి పనులు ఆగిపోయినప్పటికీ, కరోనా ప్రభావం తగ్గిన తర్వాత ఆ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో కూడా తాను ప్రజలకు అండగా ఉన్నానని, అందుబాటులో ఉన్నానని, ప్రాణం సైతం లెక్క చేయకుండా కరోనా బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకుని వాటిని అక్కడికి అక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్‌ను నిర్మించి ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడం జరిగింది తెలిపారు. కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్ల వరకు పెంచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చామని తెలిపారు. మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ గా గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యంగా మహిళలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు పూలతో అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రవితేజ, గూడూరి జగదీష్, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, బొగ్గు జయరాం, చిగురుపాటి రాజు, జట్ల రాంబాబు, పోతుల జక్రి, కట్టా మధు, పతివాడ రాజేంద్ర, గంటా సుందర్ కుమార్, ముల్లి నరసింహమూర్తి, సుంకర బాబురావు, రాయప్రోలు శ్రీనివాస మూర్తి, పాలపర్తి జోన తుల్లూరి చంటి, మానేపల్లి నాగన్న బాబు, సి.వి. తాడి వెంకటేశ్వర్ రెడ్డి, బాలం శ్రీనివాస్, కసిరెడ్డి బాలాజీ, జెట్టి వెంకటేశ్వరరావు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, మారోజు గణేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వీరవాసరం: అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం వీరవాసరం మండలంలోని అండలూరు, నవుదూరు, బుధారాయుని చెరువు, బీ.జె. పాలెం, తోలేరు, తోకలపూడి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ప్రజలు అడుగుగడుడునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు, నేడు కూడా భీమవరం నియోజవర్గం తన హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యంగా జల జీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికి కూడా ఉచితంగా మంచినీటి కుళాయిలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేశారని పేర్కొన్నారు. భీమవరం నియోజకవర్గాన్ని ఈ 58 నెలల కాలంలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా ఎన్నికల మేనిఫెస్టో ఉందని ప్రజలు ఆనంద పడుతున్నారని తెలిపారు. వచ్చేనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రజలు ఎమ్మెల్యేగా మరోసారి పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కదలి ధర్మారావు, గూడూరి ఓంకారం, తోట భోగయ్య, బొల్లెంపల్లి శ్రీనివాస్ చౌదరి, చవ్వాకుల సత్యనారాయణ, వీరవల్లి శ్రీనివాస్, వన్నెంరెడ్డి సుబ్రహ్మణ్యం, సీహెచ్.కొండ, దేవిరెడ్డి గోపాలకృష్ణ, గెద్దం భాస్కరరావు, భోగిరెడ్డి శ్రీనివాస్, మండపాక రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతన్నకు నిజమైన నేస్తం.. జగన్


యండగండిలో పీవీఎల్ తరఫున ప్రచారం చేస్తున్న ఆయన సోదరుడు గోపాలకృష్ణంరాజు, పార్టీ నేతలు

ఉండి: రాష్ట్రంలో రైతులకు నిజమైన నేస్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని వైస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు సోదరుడు పి గోపాలకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన యండగండిలో గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులను ప్రత్యేకంగా కలసి జగన్ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండేవారని అన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ రాక, పంటలు నష్టపోతే కన్నీళ్లు పెడుతూ సరైన సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్సార్ రైతు భరోసా అందించి రైతులను అన్ని విధాల ఆదుకున్నారని గుర్తుచేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టం, మద్దతు ధరను వెంటనే అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారని అన్నారు. ప్రకృతి విపత్తులు వస్తే వెంటనే ఉచితంగా విత్తనాలు అందించడంతో పాటు రైతులకు నష్టపరిహారాన్ని అందించే వారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కూటమి కట్టి రైతులపై కపటప్రేమ చూపిస్తున్నాడని, నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ చిన కృష్ణమూర్తి, టమటమల గోపాలకృష్ణమూర్తి, మంతెన రాము, దండు సూరి, మధు, వంశీ, కిట్టయ్య, కనకం, బొడ్డు సూరమ్మ, తానికొండ సురేష్, నాగరాజు, ఎలకపల్లి టోనీ, ఏనుగుపల్లి సుబ్బరాజు, శివన్నారాయణ, జీ సుందర్‌కుమార్, చిన్న, గోగులమండ రాఘవులు, రామారావు, వెంకటేశ్వర్లు, తులసీ, మానుకొండ సురేష్ పద్మ, కళ్యాణి, లక్ష్మి దుర్గ, కవిత, విజయ దుర్గా, భవానీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీని గెలిపించండి


గొరగనమూడిలో ప్రచారం చేస్తున్న పీవీఎల్, ఉమాబాల, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకోడేరు: తాను గత ఐదేళ్లలో పదవిలో లేకపోయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, ఈసారి ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. గొరగనమూడి, శృంగవృక్షం గ్రామాల్లో మంగళవారం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌లతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉమాబాల విద్యావంతురాలు అని, ఆమెకు పార్లమెంటు నియోజకవర్గ సమస్యలపైనాన, జాతీయ స్థాయి అంశాలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంతవరకూ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీసీలు ఎవరూ పోటీ చేయలేదని, ఏ పార్టీ టికెట్ ఇవ్వలేదని, అందులో ఒక మహిళ పోటీ చేయడం, అందుకు వైఎస్సార్ సీపీ ముందుకు వచ్చి బీసీ మహిళను ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. ఉమాబాలను గెలిపించి బలహీన వర్గాల సత్తా చాటాలని పీవీఎల్ పిలుపునిచ్చారు. తండ్రి కాలం నుంచి పీవీఎల్ కుటుంబం రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసిన ఘనమైన చరిత్ర వుందని, అలాంటి వారిని చట్టసభలకు పంపితే పేదల అభివృద్ధికి మరింత కృషి చేస్తారని, ఎమ్మెల్యేగా పీవీఎల్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న పాలనకు మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వరరావు, సర్పంచులు గొట్టుముక్కల శివరామరాజు (శివాజీ రాజు), జంగం సూరిబాబు, కటిక శ్రీదేవి, మాజీ సర్పంచ్‌లు చెల్లబోయిన పాపారావు, పెన్మెత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, బుంగ రమణబాబు, బి.పరమేశ్వరరావు, పొన్నమండ బాలకృష్ణ, పంపన రామకృష్ణ, బొక్కా ప్రసాదు, వీరవల్లి లక్ష్మణరావు, పాలా రాంబాబు, దిడ్ల రవి, గోడి రవి, కలిదిండి ఆనందరాజు, దుండి రవి, చాబత్తిన రవి, గునుపూడి పాండురంగారావు శ్రీనివాస్, పాలా చిన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం ప్రచార యాత్రను విజయవంతం చేయండి

భీమవరం అర్బన్: మండలంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేమంతా సిద్ధం ఇంటింటికి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు మంగళవారం తెలిపారు. మండలంలో సాయంత్రం 4 గంటలకు కొమరాడ నుంచి యాత్ర ప్రారంభమై అనాకోడేరు, ఎల్‌వీఎన్‌పురం గ్రామాల మీదుగా యాత్ర కొనసాగి గొల్లవానితిప్ప గ్రామంలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరు


సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

ఆకివీడు: ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని, ఎమ్మెల్యేగా పీవీఎల్, ఎంపీగా గూడూరి ఉమాబాల అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ముఖ్య నాయకులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ విజయానికి ప్రతి వ్యక్తీ సైనికుల్లా పనిచేయాలన్నారు. మనందరి జెండా, అజెండా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిండమేనని అన్నారు. ఎన్నికలు అత్యంత సమీపంలో ఉన్నాయని, ప్రచారాన్ని విస్తృతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫ్యాన్ గాలి హైస్పీడులో వీస్తుందనిచెప్పారు. సమావేశంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్‌వలీ, పలువురు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

రిటర్నింగ్ అధికారి జేసీ సీవీ ప్రవీణ్‌ఆదిత్య


ఉండిలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి జేసీ సీవీ ప్రవీణ్‌ఆదిత్య, పరిశీలకుడు నిర్మల్‌రాజ్

ఉండి: స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల అభ్యర్థులు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్‌ఆదిత్య అన్నారు. మంగళవారం ఉండి ఎంపీడీవో కార్యాలయంలో ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల పరిశీలకుడు ఎల్ నిర్మల్‌రాజ్‌తో ఆయన సంయుక్తంగా ఆయా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ఆదిత్య మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు, కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నుంచి ఈనెల 7వ తేదీ వరకు ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతుందన్నారు. అలాగే స్లిప్పులతో పాటు ఓటర్లకు గైడ్ కూడా అందించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు ఎటువంటి రంగు, పార్టీ గుర్తులు లేకుండా స్లిప్పులు పంపిణీ చేయవచ్చునని అన్నారు. అలాగే ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. డమ్మీ బ్యాలెట్ పత్రాలను ప్రచురించేప్పుడు నిబంధనలు పాటించాలని తెలిపారు. అంధుల కోసం బ్రెయిలీ లిపిలో కూడా నమూనా బ్యాలెట్ పత్రాలు పోలీంగ్ బూత్‌ల వద్ద ఉంచుతామన్నారు. బుధవారం నుంచి ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, సర్వీస్ ఓటింగ్, ఆబ్సెంట్ ఓటింగ్‌లపై వివరణలు తెలిపారు. హోమ్ ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లే సమయంలో అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. టీవీలు, పత్రికల్లో ఎన్నికల ప్రచార ప్రకటనలకు ఏంసీఎంసీ ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాల్లో ఖర్చుగా జమచేయడం జరుగుతుందన్నారు. పార్టీల ప్రచార కార్యక్రమాల్లో చిన్నపిల్లలు, జంతువులను వాడితే ఎన్నికల నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచార పర్వం ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని అన్నారు. అభ్యర్థులు విషయాన్ని గమనించి నిబంధనలు పాటించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు నిర్మల్‌రాజ్ మాట్లాడుతూ శాంతియుతంగా, పారదర్శకంగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. కోడ్ ఉల్లంఘునలపై సీ విజిల్ యాప్ ద్వారా లేదా నేరుగా ఆర్‌ఓకు గాని తనకు గాని ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసే అభ్యర్థులు, డీటీ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం బరిలో 11 మంది అభ్యర్థులు

నరసాపురం : నరసాపురం అసెంబ్లీ బరిలో 11 మంది అభ్యర్థులు నిలిచారు. వైఎస్సార్‌సీపీ, జనసేన నుంచి ముదునూరి ప్రసాదరాజు, బొమ్మిడి నాయకర్ నిలిచారు. కాంగ్రెస్ నుంచి కానూరి ప్రసాద్(బుజ్జి), బీఎస్పీ నుంచి బందెల రాజేంద్రప్రసాద్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి ఆకుల వెంకటస్వామి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లి నాయకర్, భారతీయ జనసేన పార్టీ నుంచి పాలెపు నాయకర్, జై భీమ్‌రావ్ పార్టీ నుంచి పోతురాజు యాకోబ్, మిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బుర్రా రామకృష్ణ నిలిచారు. స్వతంత్రులుగా మరో ఇద్దరు కంచర్ల వెంకటరమేష్, గాది రవి పోటీలో ఉన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు లేని పార్టీలతో సహా స్వతంత్రులకు గుర్తులు కేటాయించినట్టు నరసాపురం ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్ అంబరీష్ చెప్పారు.